జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ - ఖమ్మం
(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ) రిజర్వ్‌బ్యాంక్ లైసెన్స్ పొందిన
మరియు నాబార్డ్ వారి పర్యవేక్షణలో పనిచేయుచున్న బ్యాంక్
RBI Licence No: (H) COOP/15/05.08.03/2011-12
DCCB KHAMMAM
ఋణం కొరకు ఎందుకు చింత - మన బ్యాంక్ ఉన్నది మీ చెంత
బంగారు ఆభరణముల తాకట్టుపై రూ. 30 లక్షలు తక్షణ ఋణ సదుపాయం
డిపాజిట్లపై చెల్లించు వడ్డీరేటు
1 సం॥నకు 7 %
సీనియర్ సిటిజన్స్‌కు 7.5 %
గోల్డ్‌లోన్ అత్యధికంగా గ్రాముకు రూ.లు 7700
కేవలం 10 ని॥లలో ఋణ మంజూరి
➤ గృహ ఋణాలు
➤ దీర్ఘకాలిక సదుపాయం
➤ విద్యకు ఋణ సదుపాయం
➤ డైరీ, పౌల్ట్రీ, గొర్రెల పెంపకమునకు
➤ డ్వాక్రా గ్రూపులకు
➤ ఆయిల్ ఫామ్ సాగు కొరకై ఋణాలు
➤ సహకార చేయూత ఋణ సదుపాయం
బ్యాంకు శాఖల ద్వారా Mobile Banking
UPI, ATM, POS సేవలు / లాకర్ సదుపాయం.
కర్షక మిత్రలోన్ పథకం క్రింద ఎకరానికి 5 లక్షలు చొప్పున అత్యధికంగా 15 లక్షల వరకు ఇవ్వబడును.
వివరములకు చర్చి కాంపౌండ్ బ్రాంచ్ మేనేజర్ ని సంప్రదించగలరు సెల్ : 9550178667

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 136
పేజీలు : 4
తేది
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## నిర్మాణం ముసుగులో..
# సైజ్ రాయి క్వారీ
## ఖమ్మం నడిబొడ్డున నయా దందా



### ఆరు ప్రధాన శాఖల సహకారం

**టి మీడియా,ఖమ్మం:**నిత్యం రద్దిగా,ప్రధాన అస్పత్రులు స్థంబాద్రి, అంకురా కి,హనుమాన్ అస్పత్రులు కు ఎదురుగా ఉన్న ప్రదేశం లో నగరం లోని నెహ్రు నగర్ ప్రాంతం రాత్రి అయ్యేసరికి పేలుళ్ళు తో దద్ద రిల్లుతోంది. ఒక బడా బాబు దశాబ్ద కాలంగా నిర్మాణం కోసం పేరుతో.భారీ రాయి క్వారీ నడుపుతున్న డు.చుట్టూ ఇళ్ళు మధ్యన భారీ గొయ్యి పెట్టటం తో పాటు ఏకంగా సైజ్ రాయి వ్యాపారానికి తెర లేపాడు.గ్రానైట్ క్వారీ ని మించి ఏళ్ల నుండి తవ్వకాలు జరుగుతున్న మైనింగ్ అధికారు లు అటువైపు కన్నెత్తి చూడక పోవడం అనుమానం కలిగిస్తోంది. మైనింగ్ కి మూలగా ఇంటి నెంబర్ 11-3-38/1(మున్సిపల్ రికార్డులు ప్రకారం నివాసం)అనుకోని 60 అడుగులు లోతున,30 అడుగులు వెడల్పు తో ఉన్న గొయ్యి నీళ్ల తో నిండి ఉంది.ఆ నీళ్లు వ్యర్థలు తో నిండి దోమల ఉత్పత్తి కేంద్రం గ మారిన మున్సిపల్ అధికారులు చీమ కుట్టినట్లు లేదు.ఇది ఇట్లా ఉంటే వానకు తడిసి ఎండకు ఎండు తు అక్కడ కరెంట్ మీటర్ కూడా ఉంది.ఎటువంటి నిర్మాణం చెయ్యని అక్కడ కరెంట్ మీటర్ అదికూడ నివాసం పేరిట ఇవ్వటం అనుమానం కలిగిస్తోంది.విద్యుత్ శాఖ మంత్రి ఉన్న జిల్లా లో ఆ శాఖ అధికారులు అక్రమం కు ఉదాహరణ అనే అభిప్రాయం ఉంది. మరోవైపు అక్కడ రోజువారీ లక్షల్లో వ్యాపారం జరుగుతున్న కనీసం వాణిజ్య శాఖ అధికారు లు ఎందుకు



పట్టించు కోవడం లేదు, రాయి కొట్టె కార్మికు లు అక్కడ కనీస భద్రత లేకుండా పనిలో ఉంటుంటే కార్మిక శాఖ అధికారులు ఏమి చేస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి.

### అన్ని శాఖలు దాస్యోహం



మైనింగ్,మున్సిపల్,విద్యుత్,వాణిజ్య, కార్మిక శాఖ లు అన్ని అక్కడ బడా బాబు క్వారీ నిర్వహణ కు సహకారం అందిస్తున్న రు.అధికారం లో ఎవరు ఉన్న వారి పంచన చేరి 10 ఏళ్ళు గా క్వారీ అక్రమం గ నిర్వహిస్తున్నారు అనేది స్పష్టం అవుతోంది.

### పగలు పేలుళ్ల ఏర్పట్లు

రాత్రి సమయం లో బ్లాస్టింగ్ కి అవసరం అయిన హోల్స్ పగలు సమయం లో యంత్రాలు ఉపయోగించి వేస్తున్నారు.ఆ హోల్స్ వేసే సిబ్బంది కూడా ఎటువంటి రక్షణ చర్యలు లేకుండ విధులు నిర్వహిస్తున్నారు.

అందుకు వినియోగిస్తున్న కరెంట్ గృహ కనెక్షన్

### కనిపించని రక్షణ చర్యలు

భారీ నిర్మాణం చెయ్యడానికి తవ్వకాలు జరపాలి అంటే చట్టం ఉంది.పని వాళ్ళు హెల్మెట్ లాంటివి ఉండాలి.చుట్టూ పర్ధాలు లాంటి వి ఉండాలి.నివాసాలు మధ్య అయితే ఫైర్ ఎన్ ఓసి అవసరం, అక్కడ నివాసం ఉండే వారి ఎన్ ఓసి కూడా అవసరం.పర్యావరణం, మైనింగ్ రక్షణ నిబంధనలు అమలు చెయ్యాలి.ఇట్లా అనేకం ఉన్నాయి.ఏవి లేకుండ అక్కడ నిర్మాణం ముసుగు లో మైనింగ్ చేస్తున్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించండి

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని



**టి మీడియా డిసెంబర్ 6,ఖమ్మం :** బాలికలు మంచి చదువులతో పాటు అన్య రంగాలలో రాణిస్తూఆకాశమే హద్దుగా ఎదిగి, ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్- వైరా కి చెందిన బాలికలు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందరరేగా వారిని అభినందిస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు ఈసందరరేగా ప్రథమ బహుమతి సాధించిన బాలికల టీమును మరియు వారికి సారథ్యం వహించిన ఆయా ఒకేషనల్ టీచర్స్ మరియు వైరా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని,సెక్టోరల్ అధికారుల బ ృందం పెసర ప్రభాకర్ రెడ్డి, రామకృష, రూబీ, ప్రవీణ్ కుమార్ లు అభినందించారు.ఈ గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులు డిసెంబర్ 11 12 తేదీలలో సౌత్ జోన్ స్థాయిలో జరిగే పోటీలకు హాజరవబోతున్నారు.

# లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**టి మీడియా డిసెంబర్ 6,భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యాలు పూర్తిచేయడంలో బ్యాంకర్లు మరింత చురుకుదనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శనివారం ఐడిఓసీ సమావేశ మందిరంలో డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశంలో ఆయన బ్యాంకర్లు, జిల్లా శాఖాధికారులతో రుణాల పురోగతిని సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్%--%సెప్టెంబర్ మధ్య వివిధ రంగాల్లో రుణాల విడుదల వివరాలు వెల్లడించారు. వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 2138.26 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ రంగంలో 847.80 కోట్ల లక్ష్యానికి గాను 439.84 కోట్లు, విద్యా రుణాల్లో 6.96 కోట్లు, హౌసింగ్ లోన్లలో 10.84 కోట్లు, ఇతర రంగాల్లో 35.09 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం లక్ష్యాల్లో 53.33 శాతం సాధించినట్లు తెలిపారు.రైతుల రుణ రేన్యూవల్‌పై అవగాహన కల్పించి, వ్యవసాయ శాఖతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, లబ్ధిదారులు

మిగతా 3లో...

# ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉంది

### నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు



**టీ మీడియా, డిసెంబర్6, ముదిగొండ :**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వెంకటాపురం గ్రామంలో మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీ చైర్మన్,బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు హాజరై ఈ సందరరేగా మాట్లాడుతూ..ఎన్నికల్లో పోరాడి గెలవాలి కానీ బెదిరింపులతో ఏకగ్రీవం చేయాలని కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు అని అన్నారు.అధికారం శాశ్వతం కాదు ప్రజల్లో ఉండాలి..పదేళ్ల పాలనలో గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దిన ఘనత మనదే అని..ఓటు అడిగే హక్కు కూడా మనకు మాత్రమే ఉంది అని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త గ్రామ పంచాయతీలను,కొత్త మండలాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ గారిదే అని,గత పదేళ్ల పాలనలో గ్రామాలు పచ్చగా ఉన్నాయి అని,పంచాయతీలకు ప్రత్యేక నిధులతో మండలంలో అనేక కార్యక్రమాలు చేశాం అని కమల్ రాజు గారు అన్నారు.ఆరు గ్యారంటీలు పేరుతో రైతు రుణమాఫీ, రైతు భరోసా, అత్తకు 4000 పెంక్షన్, కోడలికి 2500, ఆడపిల్లలకు స్కూటీలు, కల్యాణ లక్ష్మి తులం బంగారం, మహాలక్ష్మి పథకమంలో గ్యాస్ ఇస్తామని మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు.ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఇలాంటి మోసాలను ప్రజలకు వివరించాలని కమల్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బంక మల్లయ్య , కోడె బాబ, కోటి అనంతరాములు ,మాజీ సర్పంచ్ అమరయ్య,లాలూ తదితరులు పాల్గొన్నారు..

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

### ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్





**టీ మీడియా, డిసెంబర్ 6, ముదిగొండ :**ముదిగొండ మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఈ సందరరేగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూరా?దేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం మరియు జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు .బాల్య వివాహం చేయడం వల్ల నూరు శాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారులు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారా బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ టీమ్ మెంబర్ భాస్కర్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఇందిర , మరియు ఉపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆర్ అమోస్ ఎస్.కె అక్రమ్ ,టి ఉష ,పి శ్రీవాణి ,డి దుర్గాదేవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బుల్డోజర్ లా దూసుకుపోతున్న సదర్‌లాల్

- మార్నింగ్ వాక్ ప్రచారం.
- 75 ఏళ్ళ వయసులో కూడా కుర్రోళ్ల కి మించి







**టీ మీడియా, డిసెంబర్ 6, అశ్వాపురం:**మేజర్ పంచాయతీ అయిన అశ్వాపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోతు సదర్ లాల్ ప్రచారం లో తన దైన స్టయిల్లో దూసుకుపోతున్నారు, పొద్దు పొద్దున్నే పంచాయతీలో గల ప్రతీ వీధికి తిరిగి ఓటర్లను కలిసి వాళ్ళ సమస్యలను తెలుసుకొని మీ సమస్యలకు పరిష్కారం నా గెలుపు అని అభ్యర్థిస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. గతం లో తన శ్రీమతి శారద చేసిన అభివ ృద్ధి ని కొనసాగిస్తా అని పంచాయతీ లో మిగిలిన కొద్దిపాటి రోడ్లు మరియు సైడ్ డ్రైనేజీలు మరియు పంచాయతీ కి నూతన భవనం ప్రధాన అజెండా గా ప్రచారం చేస్తున్నారు.అశ్వాపురం గ్రామంలో ప్రతి ఇంటికి తెలిసిన నాయకుడు, అభివ ృద్ధికి కట్టుబడి ఉన్న వ్యక్తి,చిన్న ,పెద్ద అని తేడా లేకుండా అందరిని తల్లి, చెల్లీ, అన్న , బాబాయ్ అని అందరికి అందుబాటులో ఉండే మనిషి. పేదల కోసం, వ ృద్ధుల కోసం, యువత కోసం నిజంగా పని చేసిన సేవా తత్పరత గ్రామానికి కావలసిన నిధులు పథకాలు తెచ్చే సామర్థ్యం ఉన్న అనుభవజ్ఞుడు అని అశ్వాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సదర్ లాల్ ని, ఈ నెల పదకొండో తేదీన జరుగుతున్న ఎన్నికల్లో ఫుట్ బాల్ గుర్తు కి ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నారు. తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య గారి ఆదేశాలతో గ్రామ అభివ ృద్ధికి తన వంతు క ృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.ప్రలోభాలకు లొంగొద్దని పనిచేసే నాయకుడిని స్వార్థం లేని నాయకుడిని ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,వార్డు అభ్యర్థులు వేములపల్లి అశ్రిత,కొమరం కౌసల్య, గుర్రం త్రివేణి, చిట్టూరి భాస్కర్, నూకల లింగయ్య,సవలం అనిల్, నూకల కనతాల ధనలక్ష్మి నాయకులు, వేములపల్లి రమేష్, షేక్ ఖధీర్,బూతం వెంకటేశ్వర్లు, తాడబోయిన వెంకటేశ్వర్లు,వలబోజు మురళీకృష, టీ డీ పి వాసు,ఇలాసాగరపు వరప్రసాద్, హరీష్, చుంచు ప్రదీప్, కాడారి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి అవగాహన సదస్సులు



**టీ మీడియా, డిసెంబర్ 06, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కారేపల్లి కేంద్రంలో వై ఆర్ జీ కేర్ లింకు వర్కర్స్ స్కీం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హై స్కూల్ లో, యూత్ గ్రూపులతో ప్రభుత్వ ఆసుపత్రిలో లింక్ వర్కర్ ఆదర్ల శంకరరావు ఐఇసి క్యాంప్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్పి శివయ్య ఆధర్ల శంకర్ మాట్లాడుతూ హెచ్ఐవి , ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి రక్త పరీక్షలు చేయించుకోవాలని హెచ్ఐవి పాజిటివ్ అయినట్లయితే సిడిఫూర్ వైరల్ లోడ్ టెస్ట్ లు చేయించుకుని ఏఆర్టి మందులు జీవితకాలం వాడాలని దానికి భయపడాల్సిన అవసరం లేదని ఎఆర్టి మందుల ద్వారా రోగనిరోధక శక్తి పెరగడం ద్వారా జీవిత ఆయుష్షును పెంపొందించుకోవచ్చని అలాగే సుఖ వ్యాధులు, టీబి వ్యాప్తి పట్ల అవగాహన కల్పించారు. వీటికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స లభిస్తుందని వారు తెలిపారు హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు వంటివి ప్రజలలో ఉండకూడదని అందుకే ప్రజలు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు కూడా మనలో ఒక భాగమేనని వారిని ప్రేమతో ఆదరించి మనోధైర్యాన్ని ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సురేష్ ,హారిక, సరస్వతి సూపర్వైజర్ చందన అనిత కళ్యాణి దేవకరణ ,సరస్వతి, కుమారి, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం



**టీ మీడియా, డిసెంబర్ 06, సింగరేణి (కారేపల్లి):**సింగరేణి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మకర జ్యోతి పీఠం వద్ద శనివారం అయ్యప్ప స్వాముల కు మహా అన్నదాన కార్యక్రమాన్ని మండల కేంద్రానికి చెందిన సాయి బాలాజీ బ్రిక్స్ అధినేత వంశీకృష యాదవ్, పావని దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని గురు స్వాములు గొడుగు శ్రీనివాసరావు, కేశగాని బాలకృష, మేకల సతీష్, స్మైల్ ఇంటర్నెట్ అనిల్, సమ్మయ్య, బాలాజీ హెూటల్ యజమాని కన్నె స్వామి మారబోయిన రామచంద్రయ్య స్వాముల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందరరేగా స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణలో ఉన్న స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం మహా ప్రసాదంగా వరి?ంచారు. ఈ కార్యక్రమంలో రైల్వే రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇనుగుర్తి లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**టి మీడియా డిసెంబర్ 6,ఇనుగుర్తి:** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి మండల కేంద్రం ఇనుగుర్తి లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యాన శనివారం ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అస్ప ృశ్యత నివారణకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి భీమ్రావు చేసిన క ృషిని పలువురు స్మరించుకున్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ విభజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న తో పాటు సంఘం ప్రతినిధులు వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఈశ్వర చారి మృతి బాధాకరం: ఆర్జేసి కృష్ణ



**టీ మీడియా,డిసెంబర్6,ఖమ్మం:** బీసీ రిజర్వేషన్ల పెంపుదల కోసం ఈశ్వరా చారి ఆత్మబలిదానం చేసుకోవడం బాధాకరమని బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్ల పట్ల అనుసరిస్తున్న వైఖరి పట్ల ఆందోళన చెందిన ఈ శ్వరా చారి ఆత్మబలిదానం చేసుకోవడం జరిగిందని అన్నారు.బీసీలు ఎవరూ క్షణికావేశానికి లోనుకావద్దని కోరారు.పోరాటాల ద్వారా రిజర్వేషన్లను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు.భవిష్యత్ లో ఇటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి తో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా చట్టసభల్లో బీసీ ల రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేలా పార్టీలు క ృషి చేయాలని కోరారు.లేని యెడల భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, కూరాకుల నాగభూషణం, కత్తి నెహ్రూ, పాల్గొన్నారు



## స్నేహితుడి కుటుంబానికి క్లాస్‌మేట్స్ చేయూత

**టీ మీడియా, డిసెంబర్6, మహబూబాబాద్:** అనారోగ్యంతో మరణించిన స్నేహితుడి కుటుంబానికి క్లాస్‌మేట్స్ 24,500 రూపాయలు అందజేసి అండగా నిలిచారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పట్టణ పరిధిలోని దనసరికి చెందిన పట్ల వెంకన్న అనారోగ్యానికి గురై కొద్దిరోజుల క్రితం మరణించాడు. ఆయన కుటుంబానికి వెంకన్నతో కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో పదో తరగతి వరకు కలిసి చదువుకున్న 1993 1994 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు 24,500 రూపాయలు అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నల్ల తీగల రవి, రామడుగు ధర్మాచారి, వీరభద్ర చారి, కమటం స్వామి, కరా?కర్, వీరారెడ్డి, మహేందర్, శంకర్, శ్రీనివాస్, ప్రభురాణి పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,రాకేష్ రెడ్డి**



**టి మీడియా డిసెంబర్ 6 ఇనుగుర్తి:**గ్రామాల అభివ ృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని,మళ్లీ కాంగ్రెస్ వారికి ఓటు వేసి మరోసారి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్,బిఆర్ఎస్ రాష్ట్ర నేత రాకేష్ రెడ్డి అన్నారు.తండాలను గ ్ ా డ ా ల న ు గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని సర్పంచి వార్డు సభ్యులుగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. మండలంలోని కోమటిపల్లి మద్దెల బిక్షపతి,చిన్న ముప్పారం రాయలి శేఖర్,చిన్న నాగారం చెడుపాక కవిత,ఇనుగుర్తి బేతమల్ల చంద్రయ్య, తదితర గ్రామాలలో సర్పంచి వార్డు సభ్యుల గెలుపు కోసం శంకర్ నాయక్ ఎన్నికల ప్రచారంలో శనివారం పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివ ృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో క ృషి చేసిందని పల్లె ప్రక ృతి వనాలు తండాలను,చెత్త తొలగించడానికి ట్రాక్టర్లు సమకూర్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదేన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలను ఏమాత్రం అభివ ృద్ధి చేయలేదన్నారు.

**బిక్షపతి గెలుపు ఖాయం: మాజీ ఎమ్మెల్యే**

కోమటిపల్లి సర్పంచి అభ్యర్థి మద్దెల బిక్షపతి నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉంటూ ప్రజల వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నాడని ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాలలో బిక్షపతి అభివ ృద్ధి చేస్తాడన్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నేత రాకేష్ రెడ్డి,బొబ్బిలి మహేందర్ రెడ్డి, సర్పంచి సర్పంచి వార్డు అభ్యర్థులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**-ఎస్ఐ రమేష్**



**టీ.మీడియా, డిసెంబర్6, చింతూరు:** బాల్య వివాహాలు చేయటం చట్టరీత్య నేరమని చింతూరు ఎస్సై పి రమేష్ పేర్కొన్నారు. బాల్య వివాహ నిరోధక కమిటీ సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎస్సై పాల్గొని ప్రసంగించారు. బాలల హక్కులు చట్టాల గురించి వివరించారు. మండల, గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిఓ ఎంఎస్ నెంబర్ 1 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 31 కోసం అవగాహన కల్పించారు. ప్రతి నెల మొదటి, మూడో శుక్రవారం విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం విధిగా నిర్వహించాలని ఆ సమావేశంలో ప్రతి కిషోర బాలిక, బాలుర హక్కుల కోసం చర్చించాలని, 0 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలు విద్యను అభ్యసించాలని చెప్పారు.ఎంపీడీవో సుండం శ్రీనివాస్ దొర మాట్లాడుతూ గ్రామంలో డ్రాప్ ఔట్స్ సర్వే నిర్వహించాలని, పిల్లలు డ్రాప్ ఔట్స్ అవ్వడానికి గల కారణాలను విపులంగా వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డిఎల్ పి ఓ ,, సిడిపిఓ ,, డిప్యూటీ ఎంపీడీవో ,గ్రామ సచివాలయ కార్యదర్శులు, వీఆర్వోలువి ఆర్ ఓ లు, ఎ యన్ యం లు, జి యం యస్ కె లు, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

## దార్శనికుడు అంబేద్కర్



**టీ మీడియా,డిసెంబర్6,చింతూరు:**భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా:బీఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు చింతూరు లో డా:బీఆర్ అంబేద్కర్ దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సంఘం సలహాదారులు లాడే శ్రీనివాసరావు మాట్లాడుతూ డా:బీఆర్ అంబేద్కర్ అంటే కేవలం ఏ ఒక్క సామాజిక వర్గానికో చెందిన వారు కాదని,అన్ని వర్గాల వారికీ వారి ఆర్థిక స్థితి గతులను బట్టి రిజర్వేషన్లు కల్పించిన మహానుభావుడు అని కొనియాడారు. అదేవిధంగా ప్రతీ పౌరుడికి ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చిన మహనీయుడని, మహాత్మా గాంధీ ఓటు హక్కు కేవలం పన్నులు ఎవరైతే కడతారో వారికీ మాత్రమే ఇవ్వాలని,జవహర్ లాల్ నెహ్రూ వంద ఎకరాల భూములు కలవారికి,రాజుల కుటుంబాల ప్రజలకి ఇవ్వాలని చెప్పగా డా :బీఆర్ అంబేద్కర్ మాత్రం కులమత బేధాలు చూడకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఇవ్వాలని గొంతెత్తి చాటి చెప్పడంతోనే ఓటు అనే ఆయుధం మన చేతికి వచ్చిందని తెలిపారు.తదనంతరం సంఘ ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకోని వెళ్లే వారసులుగా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మాజీ అధ్యక్షులు మళ్లెం నాగేంద్ర,సలహా దారులు హరవింద్ బాబు,చదలవాడ క ృపాకర్,అంబేద్కర వాది మాధుసూదన్,సంఘ ఉపాధ్యక్షులు నక్కా రజనీ కుమార్,గుబ్బల ఆనంద్,కొట్టె సురేష్,కిరణ్, శ్రీను పాల్గొన్నారు.

## అల్లర్ల నిరోధక కసరత్తు

**-ఏసీపీ వసుందర యాదవ్**







**టి మీడియా, డిసెంబర్ 6, కల్లూరు:**
గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందు అల్లర్ల నిరోధక కసరత్తు రిఫ్రెషర్ కోర్సును వైరా డివిజన్ పోలీసులు నిర్వహించారని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సాయుధ రిజర్వ్, సివిల్ మరియు స్పెషల్ పార్టీ పోలీసులకు సిబ్బందిని సన్నద్ధం చేయడానికి వివిధ కీలకమైన అంశాలైన లాఠీ డ్రిల్స్, మాబ్ కంట్రోల్, స్టోన్ గార్డ్స్, హెల్మెట్లు, టియర్ గ్యాస్ ఆయుధాలు వంటి పరికరాల నిర్వహణపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారని అన్నారు. క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవడానికి పోలింగ్ సమయంలో పోలీసు సిబ్బంది నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చెప్పారు. ఊహించని పరిస్థితులను ఎదుర్కోవడంలో ద ృష్టి సారించే నిర్మాణాత్మక శిక్షణా/ మాక్ డ్రిల్ గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

సకాలంలో బ్యాంకులకు చెల్లించే విధంగా శాఖలు పర్యవేక్షించాలని సూచించారు.జిల్లాలో మునగ సాగు విజయవంతంగా కొనసాగుతుందనీ, ఇప్పుడు రైతుల ఆర్థిక అభివ ృద్ధికి సమీక ృత వ్యవసాయ పద్ధతులను విస్త ృతంగా తీసుకెళ్లే సమయం వచ్చిందని అన్నారు. ప్రత్యేకంగా చేపల పెంపకం యూనిట్ల స్థాపనపై ఆయన వివరించి మాట్లాడుతూఒక్క చేపల పెంపకం యూనిట్ స్థాపనకు సుమారు రూ.4.5 లక్షలు ఖర్చవుతుందని,అందులో చేప పిల్లల కొనుగోలు, ఫీడ్, ట్యాంకులు,షెడ్, ఏరేషన్ పరికరాలు, నిర్వహణ సామగ్రి వంటి అంశాలు ఉంటాయని,ఆధునిక బయోఫ్లాక్ టెక్నాలజీ, పొండ్-బేస్డ్ మోడళ్లతో ఈ యూనిట్లు సంవత్సరం పొడవునా ఆదాయం అందిస్తాయని వివరించారు.సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే ప్రతి 90-120 రోజులకు ఒక చక్రం పూర్తవుతూ, రైతులకు గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉందని, పెట్టుబడి కొద్దికాలంలోనే తిరిగి వచ్చే అవకాశముందని తెలిపారు. కౌజు పిట్టల పెంపకంద్వారా నెలకు 10,000 ఆదాయం వస్తుందని, కూరగాయల సాగు వంటి యూనిట్లతో కలిపి చేపల పెంపకం చేస్తే రైతుల నెలవారీ ఆదాయం మరింత పెరగగలదని అన్నారు.పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో చేపల పెంపకం రైతుల జీవన ప్రమాణాలను గణనీయంగా మార్చిన ఉదాహరణలను చూపిస్తూ, మన జిల్లాలో కూడా ఇదే మోడల్ అమలుచేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందరరేగా చిన్నచిన్న కారణాలతో రైతుల రుణ దరఖాస్తులను తిరస్కరించడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అభివ ృద్ధి కోసం రుణాల మంజూరు కీలకమని, అనవసర ఆటంకాలు కలిగిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.జిల్లా అభివ ృద్ధి దిశగా ముందుకు సాగేందుకు బ్యాంకులు ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యూనిట్ల స్థాపనకు అనుమతి పొందిన దరఖాస్తులన్నీ మూడు రోజుల్లోగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ అధికారి గౌతమి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, అన్ని బ్యాంక్ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నినాదంగానే మిగులుతున్న

## ప్లాస్టిక్ నిషేధం

**-సిపిఐ కార్పొరేటర్ బిజి క్లెమెంట్**




**టీ మీడియా,డిసెంబర్6,ఖమ్మం:** కార్పొరేషన్లో ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి సరైన కార్యాచరణ లేదని గుర్తుకొచ్చినప్పుడల్లా ప్రకటనలు చేయడం ఆ తర్వాత మరిచిపోవడం అలవాటుగా మారిందని ఆయన తెలిపారు. ఈ మేరకు క్లెమెంట్ శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చాలని పాలక వర్గం పలు నగరాలను సందర్శించడం జరిగిందని కానీ ఆచరణలో లోటుపాట్లు ఎదురవుతున్నాయన్నారు. పాలక వర్గ సమావేశంలో ప్లాస్టిక్ నిషేధంపై మాట్లాడుతున్నప్పుడు నగరంలో ప్లాస్టిక్ నిషేధం సాధ్యం కాదని పాలక వర్గానికి చెందిన కొందరు కార్పొరేటర్లే వ్యాఖ్యానిస్తున్నారని ఆ తర్వాత ప్లాస్టిక్ నిషేధం గురించి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరించడంతో పాటు వ్యాపార వర్గాలకు, ప్లాస్టిక్ వినియోగదారులకు ప్లాస్టిక్ అనార్థాలపై అవగాహన కలిగించాలని క్లెమెంట్ కోరారు. పాలక వర్గ సమావేశంలో ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి సరైన కార్యాచరణ తీసుకోవాలని తీసుకున్న నిర?యాలను -అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్లాస్టిక్ కవర్లను, వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల పారిశుధ్యానికి 'ఇబ్బంది కలగడంతో పాటు నీటి పైపుల్లో చేరి నీటి సరఫరాకు అడ్డంకిగా తయారవుతున్నాయన్నారు. మొత్తంగా పాలక వర్గం ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి సమావేశం ఏర్పాటు చేసి నిరీ?త గడువు విధించి నగరంలో ప్లాస్టిక్కు నిషేధించాలని క్లెమెంట్ కోరారు.

# నాలుగు పంచాయతీలు సిపిఐ కైవసం

## -ఐదు ఉప సర్పంచ్లు, 30 వార్డుల్లో ఏకగ్రీవ ఎన్నిక





**టీ మీడియా,డిసెంబర్6, ఖమ్మం రూరల్** : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ శుభారంభం చేసింది. మొదటి, రెండవ విడత పంచాయతీ ఎన్నికల –నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం తర్వాత నాలుగు పంచాయతీలలో సిపిఐ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఐ –సర్పంచ్లు ఎన్నికైన చోట వార్డులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం. తొలి విడత పంచాయతీ ఎన్నికలకు –సంబంధించి చింతకాని మండలం రాఘవాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్గా కాంపల్లి కోటమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సిపిఐకి చెందిన అబ్బూరి మహేష్ ఉప సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీని సిపిఐ కైవసం చేసుకుంది. రెండవ విడత నామినేషన్ల సందరరేగా సిపిఐకి చెందిన ఈసం హన్మంతరావు ఒక్కరే "సర్పంచ్గా నామినేషన్ వేయడంతో గ్రామ పంచాయతీలోని 10 వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. రెండవ దశ నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం శనివారంతో ముగియగా ఖమ్మం రూరల్ మండలంలోని రెండు గ్రామ పంచాయతీలను సిపిఐ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలుచుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం పల్లె గూడెంలో సిపిఐకి చెందిన చుండూరి సృజన సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దారేడు గ్రామ పంచాయతీని వరుసగా సిపిఐ ఐదవ సారి కైవసం చేసుకుంది. గతంలో వరుసగా నాలుగు సార్లు సిపిఐ అభ్యర్థులు విజయం సాధించగా ఈ దఫా ఎన్నికల్లో సిపిఐకి చెందిన బత్తుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా –ఎన్నికయ్యారు. ఇక్కడ వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. కూసుమంచి మండలంలోని లాల్సింగ్ తండాలో సిపిఐ అభ్యర్థి ఉప సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డలో సిపిఐకి చెందిన అభ్యర్థి ఉప సర్పంచ్గా –ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలను నాలుగు గ్రామ పంచాయతీ సర్పంచ్లు, ఐదు ఉప సర్పంచ్లను సిపిఐ ఏకగ్రీవంగా గెలుచుకోగా ఇప్పటికే 30 వార్డుల్లో సిపిఐకి చెందిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వివిధ వార్డుల్లో ఒక్కొక్కరు –నామినేషన్ వేయడంతో అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది.

### వన్యప్రాణులవేట కేసులో..

# ప్రధాన నిందితుల అరెస్ట్

## -జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్



**టీ మీడియా,డిసెంబర్6,ఖమ్మం:**ఇటీవల సత్తుపల్లి అర్బన్ పార్క్ పరిధిలో జరిగిన వన్యప్రాణుల అక్రమ వేట కు పాల్పడిన నిందితులైన మెచ్చ రాఘు, కుంజా భారత్లను అటవీశాఖ –జిల్లా టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా అరెస్ట్ చేసినట్లు జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ వెల్లడించారు. జిల్లా అటవీ కాంప్లెక్స్, ఖమ్మం ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ జిల్లా అటవీ కాంప్లెక్స్లో శనివారం విలేకరుల సమావేశం లో మాట్లాడారు.ఆపరేషన్ వివరాలు మరియు అరెస్టులు సుదీరె గాలింపు చర్యలు,నిరంతర నిఘా వంటి విషయాలను వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన మెచ్చ రాఘు, కుంజా భారత్లను సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని ఈ నెల 16 వరకు జ్యుడీషియల్ రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. నిందితులపై తెలంగాణ అటవీ చట్టం, 1967, వన్యప్రాణుల (రక్షణ) చట్టం1972, ఆయుధాల చట్టం, 1959లలోని సంబంధిత నిబంధనల కింద కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అడవి జంతువుల వేట, వన్యప్రాణుల హానీ, అక్రమ ఆయుధ వినియోగంపై శూన్య సహన విధానంతో కొనసాగుతున్నామని ఆయన వివరించారు. భవిష్యత్తు కార్యాచరణ ఇలాంటి అక్రమ వేట ఘటనలను నిరోధించడానికి జిల్లాలో పహారా వ్యవస్థను బలోపేతం చేయడం, రహస్య సమాచార సేకరణను విస్తరించడం, సున్నిత ప్రాంతాల్లో లక్ష్యిత ప్రత్యేక దాడులు నిర్వహించడం వంటి చర్యలను మరింత ద ృఢంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు కోడ్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**టి మీడియా,డిసెంబర్6, ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు, రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు.మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని కలెక్టర్ తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

### సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్..



**టీ మీడియా, డిసెంబర్ 6, మణుగూరు :** ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని, సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం కార్మికులు డిపో ముందు చేపట్టిన రిలే దీక్షా శిబిరంను ఆయన శనివారం సందర్శించి, సిపిఐ పక్షాన సంపూర? మద్దతు తెలిపారు. ఈ సందరరేగా సుధాకర్ మాట్లాడుతూ, లాంగ్ డ్రైవ్లు, ఎక్స్ ట్రా డ్యూటీలు, నైట్ డ్యూటీలు చేసే డ్రైవర్లుకు రెస్ట్ రూమ్ లు లేకపోవటంతో పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. కేఎంపిఎల్ పేరుతో డ్రైవర్లను వేధించడం మానుకోవాలని, డిపోలో కార్మికులకు సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయల భిక్షం, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## మానే ప్యానల్ గెలుపు కోరుతూ ఎమ్మెల్సీ ప్రచారం



**టీ మీడియా, డిసెంబర్ 6, భద్రాచలం:** భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం, గోండ్వాన దండకారణ్యం పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతుతో బిఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానే రామక ృష?, కూటమి వార్డు సభ్యుల విజయాలను కోరుతూ పట్టణంలోని 15,17 వార్డులో ఎమ్మెల్సీ తాత మధు శనివారం విస్త ృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందరరేగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. భద్రాచలం గ్రామ సర్పంచిగా అన్ని అర్హతలు ఉన్న మానే రామక ృష? గెలిచి తీరుతారని ఆయన జోష్యం చెప్పారు.ప్రజలకు సేవ చేసే వారిని ప్రజలు గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. ఆనాటి బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగా ఉపకరించాయో ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈనెల 11వ తేదీన జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ కూటమిని గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామక ృష?,స్థానిక నాయకులు వార్డ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ జేఏసీ ఖమ్మం ఆధ్వర్యంలో...

# కొవ్వొత్తుల ర్యాలీ




**టీ మీడియా,డిసెంబర్6, ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , ఆ దిశగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడంలో విఫలమై నా బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకత్వం విఫలమైందని నా బీసీ ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో అన్యాయం జరిగిందని ఆవేదనతో కలత చెందిన ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగింది . ఆయనకు నివాళిగా తెలంగాణ బీసీ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో పూలే ప్రాంగణం నుండి మయూరి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీకి బీసీ జేఏసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పెరుగు వెంకటరమణా యాదవ్ అధ్యక్షత వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీసీ ఉద్యమా నాయకులు డాక్టర్ కె వి క ృషా?రావు, మేకల సుగుణ రావు , పిండిపోలు రామ్మూర్తి బిసి జేఏసీ , బత్తిని మధు గౌడ్ , నరేందర్ విద్యావంతుల వేదిక , విజయ్ తెలంగాణ పీపుల్స్ జేఏసీ , కాకి భాస్కర్ స్వర్శ అధ్యయన వేదిక , బెజ్జంకి ప్రభాకర చారి టీఎన్జీవో , నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు ఎలమందల జగదీష్ , విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు వసంత బాబు , తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు బచ్చల పద్మాచారి , బద్రు నాయక్ నంగారా బేరి రాష్ట్ర నాయకులు , దాసరి శ్రీనివాస్ మాల మహానాడు , పాపారావు చారి , కొరివి ధనలక్ష్మి బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు , పోతురాజు రమాదేవి , నాగేశ్వరరావు యాదవ్, పుల్లయ్య చారి, రమేష్ యాదవ్, అనిల్ యాదవ్, చిన్నోజి పుల్లయ్య చారి,మోతుకూరి వెంకటాచారి, నరేష్ చారి, దరిపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు . పూలే విగ్రహం దగ్గర అమరుడు సాయి విశ్వనాచారి మ ృతికి సంతాపాన్ని ప్రకటించారు . బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈశ్వర చారి సూర్తి తోటి మరో ఉద్యమాన్ని నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు . 42% బీసీలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో యువ నిరాకరించిన కాంగ్రెస్ , బిజెపి పార్టీల అవకాశవాద వైఖరికి నిరసనగా ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నాడు . ఇప్పటికైనా కాంగ్రెస్ , బిజెపి పార్టీలు స్పందించి న్యాయబద్ధంగా ఆలోచన చేసి ఇప్పుడు జరుగుతున్నటువంటి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టే బిల్లును ప్రవేశపెట్టాలని ఈ సందరరేగా డిమాండ్ చేశారు .